మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 125/ 27 సోమవారం, నవంబర్ 2023 పేజీలు: 4/వెల రూ5/-

## గంభీరావుపేట మండల కేంద్రంలో కేటీఆర్ రోడ్ షో

# హాల్ చల్

**గంభీరావుపేట, నవంబర్26 (మరో ఉదయం):**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కేటి రామారావు రోడ్ షో హల్చల్ గా జరిగింది.గంభీరావుపేట మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుండి తరలివచ్చిన జనాలు రోడ్ షోలో హంగామా చేశారు.గిరిజన తండాల నుంచి తరలివచ్చిన మహిళలు వారి సాంప్రదాయ దుస్తులలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు .అలాగే రామక్క పాట మీద ప్రత్యేక నృత్యాలు కూడా చేశారు రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడలేని విధంగా కేజీ టు పీజీ గంభీరావుపేటలో నిర్మాణం జరిగింది. పలకతో వచ్చి పట్టాలతో బయటకు వెళ్ళండి అనే ఉద్దేశంతో తెలంగాణలో ఎక్కడలేని విధంగా కేజీ టు పీజీను గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్మాణం చేశారు.అలాగే త్వరలోనే హాస్టల్ వసతి కూడా కల్పిస్తానని హామీ ఇచ్చారు. గంభీరావుపేట నుండి లింగన్నపేట వాగు కూడా సంవత్సరం లోపల నిర్మాణం చేయిస్తానని మాట ఇచ్చారు దానితోపాటు అప్పర్ మానేరు నర్మల లో కూడా రెండు బ్రిడ్జిలను నిర్మాణం చేస్తానని చెప్పారు. అలాగే గోరింటల, గజ సింగ వరం, సముద్రాలింగాపూర్, గ్రామాలకు ఉపయోగపడే విధంగా, తొమ్మిదో ప్యాకేజీ ద్వారా చెరువులలో నీరు వచ్చేలాగా పనులు చేపడతానని హామీ ఇచ్చారు, గంభీరావుపేట మండల కేంద్రంలో రోడ్డు ఇరువైపున ఉన్న ఇళ్లకు, షాపులకు, నష్టపరిహారం కూడా తప్పకుండా ఇస్తానని హామీ ఇచ్చారు



## అసైన్డ్ భూములపై

# అసత్య ప్రచారాలు

- -భూములు గుంజుకుంటామంటూ దుష్ప్రచారం
- -అధికారంలోకి రాగానే వాటికి పట్టాలు ఇస్తాం
- -దుబ్బాకతో నాది ప్రత్యేక అనుబంధం
- -కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునుగుతాం
- -కత్తుల సంస్కృతి ఎప్పుడైనా చూసామా
- -దుబ్బాక ప్రచారంలో సిఎం కెసిఆర్

2 లో






## నిరుద్యోగులకు అండగా

# నిలబడతాం

- జాబ్ క్యాలెండర్‌తో వారిని ఆదుకుంటాం
- మోసపోయిన తెలంగాణ నిరుద్యోగులు పిడికిలి బిగించాలి
- పాలమూరు ప్రచారంలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు
- స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇస్తామని హామీ
- నేతలకు బహిరంగ లేఖ రాసిన రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్,నవంబర్26 (మరో ఉదయం):**

2

## -పదేళ్ల తెలంగాణ పాలన మొత్తం

# అవినీతిమయం

- -అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్
- -కెసిఆర్ కుటుంబ పాలనతో నెరవేరని ఆకాంక్షలు
- -బిజెపితోనే సౌభాగ్య తెలంగాణ సాధ్యం
- -ఓటమి భయంతో కెసిఆర్ రెండుచోట్లా పోటీ
- -హుజాఊరాబాద్, దుబ్బాకలు ట్రైలర్లు మాత్రమే
- -తూప్రాన్, నిర్మల్ ప్రచార సభల్లో ప్రధాని మోడీ

**హైదరాబాద్,నవంబర్26 (మరో ఉదయం):**

ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ప్రధాని మోదీ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లుగా రాష్ట్రంలో కుటుంబ పాలనే నడుస్తోందని, రాష్ట్రంలో రూ.కోట్లల్లో ఇరిగేషన్ స్కాం జరిగిందని ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబం గురించి మాత్రమే ఆలోచిస్తారని, ప్రజల భవిష్యత్ గురించి చింత లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం తూఫ్రాన్, నిర్మల్ లోని సకల జనుల సంకల్పం పేరుతో నిర్వ హించిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. నిర్మల్ లో బొమ్మల పరిశ్రమను బీఆర్ఎస్ పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం అంటే పేదలకు గ్యారెంటీ ప్రభుత్వ మని స్పష్టం చేశారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణ బీజేపీతోనే సాధ్యమని, అధికారం లోకి వచ్చిన వెంటనే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని పునరుద్ధాటించారు .కేసీఆర్ ప్రభుత్వం 'ధరణి' ద్వారా భూ మాఫియాకు పాల్ప డిందని ప్రధాని ఆరోపించారు. సర్కార్ స్టీరింగ్ ను కేసీఆర్ వేరే పార్టీ చేతుల్లో పెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగుతోందన్న ఆయన, ప్రజలను కలవని, ఫామ్ హౌజ్ కు మాత్రమే పరిమితమయ్యే సీఎం మనకు అవసరమా.? అని ప్రశ్నించారు. కేసీఆర్ సర్కార్ పేదల వ్యతిరేక ప్రభుత్వమని, ఇక్కడి ప్రజలకు ఇళ్లు ఇవ్వకుండా అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రపంచం మొత్తం మేక్ ఇన్ ఇండియా గురించి మాట్లాడుతోందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఆ విషయమే ప్రస్తావించవని ధ్వజమెత్తారు. మతం పేరిట ఐటీ పార్కులు చేపడతామని కాంగ్రెస్ చెబుతోందని, ఓట్ల కోసమే ఈ పార్కులు ఏర్పాటు చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులు రెచ్చిపోయారని, బీజేపీ హయాంలో ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని గుర్తు చేశారు. బీజేపీతోనే సకల జనుల సౌభాగ్య తెలంగాణ సాధ్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'పదేళ్లలో 4 కోట్ల పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించాం. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేశాం. అధికారంలోకి వచ్చిన వెంటనే నిజామాబాద్ ను పసుపు నగరంగా ప్రకటిస్తాం. అలాగే ఆర్మూర్ పసుపు పంటకు జీఐ ట్యాగ్ వచ్చేలా కృషి చేస్తాం. పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తాం.' అని వివరించారు. సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమవుతుందని, బీసీలకు బీజేపీతోనే ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. ఈటలకు భయపడే సీఎం కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దుబ్బాక, హుజూరాబాద్ లో ట్రైలర్ చూశారని, ఇకపై సినిమా చూస్తారని చెప్పారు. తూప్రాన్ బీజేపీ విజయ సంకల్ప సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. గజ్వేల్‌లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై సీఎం కేసీఆర్ గెలవలేకే.. ఓటమి భయంతో వేరే చోట పోటీ చేస్తున్నారని ప్రధాని మోదీ విమర్శించారు. గతంలో రాహుల్ గాంధీ కూడా ఇలానే పోటీ చేశారని, ప్రజలకు కలవని ముఖ్యమంత్రి మనకి అవసరమా, ఫామ్ హౌస్ లో పడుకునే ముఖ్యమంత్రి మనకి అవసరమా అని, ఫామ్ హౌస్ నుంచి పాలన సాగించిన



## పదేళ్ల తెలంగాణ పాలనలో

# అభివృద్ధి శూన్యం

2 లో

- అవినీతిలో కూరుకుపోయినా చర్యలు తీసుకోని కేంద్రం
- తనపై 24 కేసులు పెట్టి ఇల్లు కూడా లాగేసుకున్నారు
- కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందన్న విషయం మరిచారా
- బిజెపి,బిఆర్ఎస్, ఎంఐఎంల కుమ్మక్కు రాజకీయాలు
- అధికారంలోకి రాగానే కెసిఆర్ అవినీతిని కక్కిస్తాం
- ఆందోల్, కామారెడ్డి ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్



మరో ఉదయం

# ఉద్యోగులు ఓటు హక్కును విధిగా వినియోగించు కోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**

**కలెక్టరేట్ లో నేటి నుండి 28 వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు**

**ఫెసిలిటేషన్ సెంటర్ సందర్శించి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్**

**వరంగల్, నవంబర్26 (మరో ఉదయం):**

ఆదివారం సౌకర్యార్థం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఆదివారం కలెక్టర్ ఆర్ ఓ లు షేక్ రిజవాన్ బాషా, అశ్విని తానాజీ వాఖెడే, కృష్ణ వేణి లతో కలసి ఉద్యోగులు ఓటును వినియోగిస్తున్న తీరును పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రక్రియ జరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగుల సౌకర్యార్థం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో నేటి నుండి 28 వరకు వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట్ నియోజక వర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఫిసిలిటేషన్ సెంటర్లను ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటును తప్పకుండా వేయాలన్నారు.



# సబ్బండ వర్గాల అభ్యున్నతి బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యం

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధారావత్ రవీంద్ర నాయక్**

**గార్ల నవంబర్26 (మరో ఉదయం):**

సబ్బండ వర్గాల అభ్యున్నతి బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దారావత్ రవీంద్ర నాయక్ అన్నారు గార్ల మండల కేంద్రంలో ఆదివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ నియంత దొరల పాలనకు స్వస్తి పలకాలంటే బిజెపి పార్టీని గెలిపించుకోవాలని సూచించారు 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం లో అన్ని రంగాల్లో వెనుకబాటుతనానికి గురైందన్నారు ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్ కుమార్ జైన్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జస్వంత్ ఠాగూర్ బిజెపి పార్టీ జిల్లా నాయకులు నాగరాజు బిజెపి పార్టీ మండల నాయకులు బుచ్చిబాబు దేవా జంపాల శ్రీను ఎమ్మార్పీఎస్ నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు చిరంజీవి అజ్మీర రాము వీర్యా నాయక్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు





# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం.

**ఆరు గ్యారెంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు.....**

**కోదాడలో హోరెత్తుతున్న ప్రచారాలు....**

**డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ పారా. సీతయ్య..**

**కోదాడ టౌన్, నవంబర్26 (మరో ఉదయం):**

రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రాబోతున్నదని డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని 29వ వార్డులో గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి చేపట్టిన సంస్కరణలను తెలియజేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కరపత్రాలు పంచుతూ ప్రజలందరికీ వివరించి కోదాడ లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పారా. సత్యవతి, వంటి పులి. వెంకటేష్, పాలూరి. సత్యనారాయణ,యాకుబ్ మురళి తదితరులు పాల్గొన్నారు.........



మొదటిపేజీ తరువాయి

# కుమ్మక్కు రాజకీయాలు

తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి వూన్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కెసిఆర్ తెలంగాణను దోచుకోవడంలోనే ముందున్నారని మండిపడ్డారు. ఆదివారం రాహుల్ కామారెడ్డి, ఆందోల్లో పర్యటించి ప్రచారం నిర్వహిం చారు. తెలంగాణలో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని, అలాగే అవినీతిపై సమాధానం ఇవ్వాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా అందోల్ లో నిర్వహించిన సభలో ప్రశ్నించారు. రాష్ట్రంలో ధరణి పోర్టల్ పేరుతో పేదల భూములు ఆక్రమించుకున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో 8 వేల మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు క్యూలో ఎదురు చూస్తున్నారని, పేపర్ల లీక్‌తో వారు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రధాని మోదీ, కేసీఆర్ కలిసి ప్రజల డబ్బులు దోచుకున్నారని ఆరోపించారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేనని, ఒకిరిక ఒకరు సహకరించుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ప్రజా పాలన అంటే ఏంటో చూపిస్తామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతు న్నాయని రాహుల్ గాంధీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అసలైన అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. తొలి కేబినెట్ సమావేశంలోనే 6 గ్యారెంటీలపై సంతకం పెట్టి అమలు చేస్తామని స్పష్టం చేశారు. మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం. అలాగే వారి ఖాతాలో ప్రతి నెలా రూ.2,500 వేస్తాం. ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తాం. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, రైతులకు ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా, కౌలు రైతులకు కూడా ఎకరానికి రూ.15 వేల చొప్పున సాయం అందిస్తాం. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తాం.' అని రాహుల్ వివరించారు. హైదరాబాద్ అశోక్ నగర్ లోని నిరుద్యోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నానని, రాష్ట్రంలో పేపర్ లీకేజీ వల్ల వారు ఎంతో నష్టపోయారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఖర్చు చేసి పరీక్షలకు సిద్ధమైతే, అవి రద్దవడంతో వారి బాధలు వర్ణనాతీతమని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు, నిరుద్యోగులకు రూ.5 లక్షలతో యువ వికాసం అమలు చేస్తామని చెప్పారు. ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూళ్లు నిర్మిస్తామని అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని బీఆర్ఎస్ అంటోందని, 'కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. మీరు ఏ స్కూల్ చదివారో ఆ స్కూల్ కట్టించింది కాంగ్రెస్ పార్టీ.' అని పేర్కొన్నారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును రికవరీ చేసి కాంగ్రెస్ ముఖ్యమంత్రితో ఆ నగదును పేదల అకౌంట్ లో వేస్తామని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ ఒక్కటయ్యాయని రాహుల్ గాంధీ మండిపడ్డారు. 'ల్యాండ్స్, మైన్స్, వైన్స్ అంతా కేసీఆర్ కుటుంబం చేతిలోనే ఉంది. బీఆర్ఎస్, బీజేపీ మధ్య మంచి స్నేహం కుదిరింది. ప్రధాని మోదీ నాపై 24 కేసులు పెట్టారు. నా ఎంపీ సభ్యత్వం రద్దు చేసి ఎంపీల క్వార్టర్స్ నుంచి నన్ను పంపించేశారు. అవినీతిపరుడైన కేసీఆర్ పై మాత్రం ఒక్క కేసు కూడా లేదని ధ్వజమెత్తారు. ప్రజలు ఆలోచించి హస్తం పార్టీకి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి ప్రచార సభలో రాహుల్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మెక్కేసిన నిధులను కక్కిస్తామని పేర్కొన్నారు. నాణ్యత లేకపోవడంతో కాళేశ్వరం డ్యాం కుంగి పోయింది. హైదరాబాద్‌ను సాంకేతిక నగరంగా తీర్చిదిద్దాం. ప్రపంచంలో విశ్వనగరంగా హైదరాబాద్‌ను మార్చాము. కానీ వారు భూ ఆక్రమణలు, అక్రమాలతో హైదరాబాద్‌ను దోచుకున్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని కేసీఆర్ అడుగుతున్నారు. కేసీఆర్ తిరుగుతున్న రోడ్లు, మీరు చదువుకున్న విద్యాసంస్థలు కాంగ్రెస్ కట్టినవే. మోదీ ఏమంటారో కేసీఆర్ అదే అంటారు. మోదీ తెచ్చే చట్టాలకు కేసీఆర్ మద్దతు ఇస్తున్నారు. మోదీకి వ్యతిరేకంగా పోరాడుతున్నాను. నాపై మోదీ ప్రభుత్వం 24 కేసులు పెట్టారు. నా ఇంటిని లాక్కున్నారు. కేసీఆర్ మీద ఎందుకు దాడులు చేయడం లేదు. విచారణలు ఎందుకు చేపట్టడం లేదో మోదీ చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. అమిత్ షాలు రెక్కలు కట్టుకుని తిరుగుతున్నారు. బీజేపీ నేతల టైర్ల గాలి తీసేశాం. బీజేపీ, బీఆర్ఎస్ డ్రామాలో ఎంఐఎం చేరింది. ఎంఐఎం కేవలం మమ్మల్ని ఓడ గొట్టడానికే ఉంటుంది. మా ప్రభుత్వం రాగానే మేమిచ్చిన ఆరు గ్యారంటీలను చట్టలుగా మారుస్తాం. కేసీఆర్ ప్రభుత్వంలో నెలకు 2000 బస్సు ఛార్జీలు ఖర్చు చేశారు. మేము మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తాం. తెలంగాణ అమరవీరులకు 250 గజాల స్థలం ఇస్తాం. యువతకు విద్యా భరోసా కార్డు ఇస్తాం. కార్డు ఉన్నవారికి పై చదువుల కోసం 5 లక్షలు ఇస్తాం.మీరు కలలుగన్న ప్రజా తెలంగాణ సాధిస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయం అన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ అవినీతి, అహంకార సర్కార్‌ను గద్దెదించే అవకాశం మీ చేతుల్లో ఉందన్నారు.

మొదటిపేజీ తరువాయి

# అసైన్డ్ భూములపై అసత్య ప్రచారాలు

**దుబ్బాక,నవంబర్26 (మరో ఉదయం):**

అసైన్డ్ భూములు గుంజుకుంటామని బీజేపోడు ప్రచారం చేస్తున్నాడని.. బీఆర్ఎస్ గవర్నమెంట్ ఎవరివైనా భూములు గుంజుకున్నదా? రైతులకు మేలు చేయడం తప్పా గుంజు కుంటదా? అంటూ ముఖ్యమంత్రి కుల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు. అసైన్డ్ భూముల రైతుల సోదరులకు పట్టాలని ఇవ్వాలని నిర్ణయించామని యావత్ తెలంగాణకు దుబ్బాక గడ్డ నుంచి తెలియజేస్తున్నానన్నారు. సీఎం కేసీఆర్ ఆదివారం దుబ్బాకలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభాకర్‌రెడ్డి పదేళ్ల నుంచి ఎంపీగా ఉన్నడు. చీమకు, దోమకు అన్యాయం చేసిన వ్యక్తి కాదు. పదేళ్లు ఎంపీగా పని చేస్తే ఎన్నడూ గర్వం చూపెట్టలేదు. ఏ ఒక్కరోజు గర్వపడలేదు. దర్పం చూపట్టలేదు. ప్రజల్లో కలిసిపోయి అయినంత వరకు మంచిచేసిండు తప్పా చీమకు అపకారం చేసిన వ్యక్తి కాదు. దుబ్బాక నేను హైస్కూల్‌లో చదువుకున్నప్పటికీ నుంచి ఇదే ప్రాంతంలో ఉన్నా. ఎప్పుడన్నా కత్తిపోట్లు చూసినమా? ఆ సంస్కారం ఉందా? కత్తులు పట్టుకొని రావాలంటే.. మనకు దొరుకయా కత్తులు. వాడికన్నా పొడువు కత్తులు తేగలుగుతాం కదా..? కానీ, పద్ధతి కాదని.. మర్యాద పాటించాం. ఎంత కోపం వచ్చినా అణచివేసుకున్నాం. హరీశ్‌రావు గిట్ల ఉరికి ఆయనను హాస్పిటల్‌లో అడ్మిన్ చేశారు. కడుపులో బ్లీడింగ్ అయితే చెడు రక్తం తీసేసి.. ఆయన పేగును 15ఇంచులు డాక్టర్లు కట్ చేశారు. నేను కూడా పర్యటన ముగించుకొని ఉరికి పరామర్శించాను. భగవంతుడి దయతో ఆయన బయపడ్డాడు. మన అందరి అదృష్టం, భగవంతుడి దయ.. ప్రభాకర్ అదృష్టం అన్నారు. అప్పుడు రామలింగారెడ్డి చనిపోతే ఉప ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో నేను ప్రచారానికి రాలేదు. నేను వస్తే ఒడిసేపోవు కథా. ఆ ఎన్నికల్లో ప్రచారానికి రాకపోతే ఏం జరిగింది ఇక్కడ ? ఆయన వాగ్దానాలంటే చెప్పరాదు. తిన్నోనికే ఇస్తరాకు.. నాగళ్లు.. ఎడ్లు.. గీసినోడికే గుండు.. నోటికి వచ్చిన వాగ్దానం చేసిండు. ఒక్క ఏకాన పని జరిగిందా ? ఇటువంటి మోసకారులు గెలిచారు. నేను ఇంకొక మాట చెబుతున్నా. బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఇవాళ 157 మెడికల్ కాలేజీ పెట్టింది. ఒక్కటంటే ఒక్కటి తెలంగాణకు ఇవ్వలేదు. వంద ఉత్తరాలు రాసినా ఇవ్వలేదు. నవోదయ పాఠశాల జిల్లాకు ఒకటి ఇవ్వాలని పార్లమెంట్‌లో చట్టం ఉన్నది. మోదీకి వంద ఉత్తరాలు రాస్తే ఒక్కటంటే ఒక్కటి నవోదయ పాఠశాల ఇవ్వలేదు. ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీ పార్టీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలి? బీజేపోడికి ఓటు వేస్తే మోరిల పాడేసినట్లవు తుందని అన్నారు.అదే బీజేపోడు పచ్చి అబద్దాలు చెప్పుకుంటూ తిరుగుతున్నడు. బీఆర్ఎస్ గవర్నమెంట్ వస్తే అసైన్డ్ భూములు గుంజుకుంటరని చెబుతున్నడు. బీఆర్ఎస్ గవర్నమెంట్ ఎవరివైనా భూములు గుంజుకున్నదా? రైతులకు మేలు చేయడం తప్పా గుంజుకుంటదా? నేను దుబ్బాక నియోజకవర్గానికి కాదు.. యావత్ తెలంగాణ అసైన్డ్ భూముల రైతు సోదరులకు దుబ్బాక నుంచి చెబుతున్నా.. మొన్ననే నిర్ణయం చేశాం. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తే అందరిలాగే వాళ్లు ఉంటారని మొన్ననే నిర్ణయం చేశాం. భూములు గుంజుకుంటమనేది పచ్చి అబద్ధం.. వారందరికీ పట్టాలు ఇచ్చేస్తమని మనవి చేస్తున్నా. ఈ విధంగా

జూటమాటలు చెబుతరు. అనేక బాధలు అనుభవించి.. మొన్ననే విముక్తి జరిగి.. కొద్దిగా ఇప్పుడిప్పుడే తెల్లవడుతున్నాం. దీన్ని మళ్లీ చెడగొట్టుకోవాల్నా మనం ? దయచేసి నేను చెప్పిన విషయాలు, మీరు గమనించిన వాస్తవాలు.. అన్నింటిపై చర్చించి నిర్ణయం చేయండి' అని పిలుపునిచ్చారు.ప్రాజెక్టుల నుంచి నదుల్లోకి నీళ్లు ఇడుస్తరా? తెలంగాణ బాధ మనకు తెలుసు. పండెటోనికి ఎరుక గూనివాటం.. మన రైతులకు అవసరం కాబట్టి.. హల్దివాగులో గానీ.. కూడవెల్లి వాగులోకి ప్రాజెక్టుల నుంచి నీళ్లు వదులుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రభాకర్‌రెడ్డి నాకు సన్నిహితుడు. ప్రభాకర్‌రెడ్డి యోగ్యత ఉన్న వ్యక్తి. అతను దుబ్బాకలో నిలుబడత అని అడుగలేదు. ఆయన ఎంపీగా ఉన్నడు. మళ్లీ ఎంపీగా గెలుస్తడు. ఆయనకు నేనే చెప్పినా.. దుబ్బాకను కాపాడే అవసరం ఉంది.. ప్రభాకర్ అక్కడ పోటీకి రావాలని నేను కోరినా. నేను మీ అందరినీ కోరేది ఒక్కటే. ఇక్కడ ఆర్డీవో ఆఫీసు కావాలని ప్రభాకర్‌రెడ్డి కోరిండు. ప్రభాకర్‌రెడ్డిని గెలిపించండి.. నెల రోజుల్లోనే ఆర్డీవో ఆఫీసు తెచ్చి పెట్టే బాధ్యత నాది అని చెబుతున్నాను. రెండుమూడు కాలేజీలు కావాలని కోరారు. మల్లన్నసాగర్‌ను తెచ్చుకున్నాం.

# నిరుద్యోగులకు అండగా నిలబడతాం

**మహబూబ్‌నగర్,నవంబర్26 (మరో ఉదయం):**

నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణలో మోసపోయిన నిరుద్యోగులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జాబ్ గ్యారెంటీతో వారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అన్నారు. ఆదివారం నాడు మహబూబ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ...పాలమూరులో యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి 25వేల ఓట్ల మెజారిటీ రావాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. ఎవరైనా కాంగ్రెస్ కార్యకర్తలు జోలికొస్తే చూస్తూ ఊరుకోం. పాలమూరులో కాంగ్రెస్ పార్టీకి 14 కు 14 స్థానాల్లో గెలిపించండి. తెలంగాణ రాష్ట్రంలో 100 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత నాది. సీఎం కేసీఆర్ లక్ష కోట్లు దోచుకున్నాడు.. పదివేల ఎకరాలు ఆక్రమించుకున్నాడు. అవన్నీ ఎలా రాబట్టాలో తెలుసన్నారు. ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్

గెలుపు కావాలని అన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సౌమ్యుడు. గతంలో పాలమూరు అభివృద్ధికి కృషి చేశాడు. కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించండి పాలమూరును అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే తెలంగాణ ఎన్నికల సందర్భంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల్లో స్థానిక ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మీకు జరిగిన అవమానాలు తనకు తెలుసునని చెప్పారు. ప్రభుత్వ పాలనకు స్థానిక ప్రజా ప్రతినిధులే పునాదులని, జెడ్పీటీసీగా చేసిన తనకు వారి బాధ్యతలు, కష్టాలు తెలుసని, రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రతినిధుల గౌరవం పెంచే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని లేఖలో పిలుపునిచ్చారు. 'జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాకు స్థానిక ప్రజా ప్రతినిధుల బాధ్యత తెలుసు. ఏ పాలనకైనా మీరే పునాదులు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మీ అవస్థలు, మీకు జరిగిన అవమానాలు నాకు తెలుసు. ప్రజా క్షేత్రంలో మిమ్మల్ని కేసీఆర్ పురుగుల కంటే హీనంగా చూశారు. నిర్ణయాధికారం లేక, నిధులు రాక మీరు పడిన బాధలు గుర్తున్నాయి. సర్కారు నిధులు రాకున్నా భార్య మెడలో బంగారం అమ్మి అభివృద్ధి చేసిన వాళ్లు ఉన్నారు. ఊరి కోసం అప్పు చేసి వడ్డీలు కట్టలేక కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. మరికొందరు ఉపాధి కూలీలుగా, వాచ్ మెన్లుగా చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి దుర్ఘటనలు ఎన్నో ఉన్నాయి.' అని రేవంత్ రెడ్డి లేఖలో



వివరించారు. స్థానిక సంస్థలు, ప్రజా ప్రతినిధులకు పూర్వ వైభవం తెచ్చే బాధ్యత తనదని రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పాలనకు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రజా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని, పార్టీలు, అజెండాలు పక్కన పెట్టాలని అన్నారు. మీ ఆత్మ గౌరవం కాపాడుకోవడానికి ఇది ఓ గొప్ప అవకాశంగా అభివర్ణించారు. కాంగ్రెస్ గెలుపనకు కృషి చేయాలని, మీ ఫ్లలె రుణం తీర్చుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు వార్డు సభ్యుడి నుంచి సర్పంచ్ వరకూ, కౌన్సిలర్ నుంచి మున్సిపల్ ఛైర్మన్ వరకూ, కార్పొరేటర్ నుంచి మేయర్ల వరకూ అందరికీ లేఖలో విజ్ఞప్తి చేశారు. దేశంలోని అత్యున్నత ప్రభుత్వ సంస్థలు, రాజ్యాంగ వ్యవస్థలను ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ రాజకీయ క్రీడలో పావులుగా మార్చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లపై ఐటీ, ఈడీల చేత దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరపున కొట్లాడే వారు ద్రోహులా అంటూ లేఖలో ప్రశ్నించారు.

# గడపగడపకు మల్లన్న గెలుపు ప్రచారం..!

**-గుర్తులు గుర్తించుకో కారు ను గుర్తుంచుకో.... -అమీనాబాద్ లోఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారంబచ్చు రాజ్యం**

**అనంతగిరి, నవంబర్26 (మరో ఉదయం):**

కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో బచ్చు రాజ్యం ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి మల్లన్న గెలుపు ప్రచారం నిర్వహించారు. గుర్తును గుర్తించుకో కారును గుర్తించుకో అంటూ ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడలో మల్లన్న రాష్ట్రంలో కెసిఆర్ రావడం ఖాయమని అన్నారు. అమీనాబాద్ గ్రామంలో ఏ ఇంటికి వెళ్లిన విశేషక స్పందన లభిస్తుందని, అభివృద్ధి ఫలాలు ప్రతిగడపకు అందాయని, ప్రతి ఒక్క ఓటరు కారు గుర్తును గుద్దేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వివంఐ బ్యాలెట్ క్రమసంఖ్య మూడులో బిఆర్ఎస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కారు గుర్తును మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతారని కేసీఆర్ ను కొనియడారు. ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మరో ఉదయం

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిన కలెక్టర్ ప్రియాంక అల

**నవంబర్26 (మరో ఉదయం):**

మహానీయుల త్యాగనిరతిని మనందరం పాటించి ప్రభుత్వ ఉద్యోగులుగా సమాజానికి సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి, రాజ్యాంగ పీఠికకు పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగధనులు మన హక్కులను, అవసరాలను ఆనాడే గుర్తించి స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగంలో పొందుపరచారని చెప్పారు. సుదీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న మన భారతావని, ఎందరో మహానీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన తదుపరి మనల్ని మనం పరిపాలించుకోవడానికి రాజ్యాంగం అవసరమైనందున డ్రాఫ్ట కమిటి చైర్మన్ గా డా బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన కమిటి ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి మహానీయులు 2 సంవత్సరాల 18 నెలల 11 రోజులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యంగాన్ని ఆమోదించినందున ఈ రోజును రాజ్యాంగ పరిషత్ రోజుగా జరుపుకుంటున్నామని చెప్పారు. రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యం రాజ్యాంగ విలువలపై నేటి తరానికి అవగాహన కల్పించడానికి రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక భారతరాజ్యాంగ పీఠిక పరిరక్షణకు విశ్వాసం, కంకణబద్ధులై ఉంటామని సత్యనిష్ఠ పూర్వకంగా ప్రమాణం చేస్తున్నామని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్రా రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, జడ్పీ సీఈఓ విద్యాలత,



డిసిఓ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈఈ భీంలా, ఇరిగేషన్ ఈఈ అర్జున్, డిపిఓ రమాకాంత్, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, ఉపాధికల్పనాధికారి విజేత, డిఎస్ఓ రుక్మిణి, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండలం ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడిగా ఉడత వెంకటేశ్వరరావు

**జూలూరుపాడు నవంబర్26 (మరో ఉదయం):**

జూలూరుపాడు మండల పరిధిలోని శ్రీ వాసవి కన్య పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో ఆదివారం ఆర్యవైశ్య సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ% ప్రతి ఒక్కరూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆ సంఘం నూతన అధ్యక్షులుగా కాకర్ల గ్రామానికి చెందిన ఉడత వెంకటేశ్వరరావు ను వరించగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ%ొ% సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రతి నెలకోసారి ప్రతి గ్రామంలో ఆర్యవైశ్యులతో సమావేశం నిర్వహించి సంఘ అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే మండల కార్యవర్గ విస్తరణను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షులుగా తమని ఎన్నుకున్నందుకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యుడు పెండ్యాల విజయ్ భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా బండారు వెంకటేశ్వర్లు కోశాధికారిగా తొండపు పార్థసారథి అధ్యక్షులుగా పెండ్యాల నాగేష్ కేశ శేఖర్ కొదుమూరి సతీష్ సహాయ కార్యదర్శులుగా ఉడత వినయ్ కుమార్, నుంగునూరు సాయి, కార్యవర్గ సభ్యులుగా వందలకు పట్టణ అధ్యక్షులుగా వేణుగోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల ప్రసాద్ రావు , తొండపు సుబ్బారావు కొవ్వూరు భాను ప్రకాష్ ,రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ ప్రెసిడెంట్ వందనపు సత్యనారాయణ, రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు మహంకాళి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పరకాల ప్రజలు చైతన్యవంతులు ఆకలినైనా సంపుకుంటారు గాని ఓటును మాత్రం అమ్ముకోరు





**వరంగల్ జిల్లా నవంబర్26 (మరో ఉదయం):**

పరకాల మండలం, కామారెడ్డి పల్లి, అలియాబాద్, హైబత్ పల్లి, వెంకటాపూర్, లక్ష్మీపురం గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మోడీ గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి పరకాల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. కాళీ ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన అవ్వలకు, అక్కలకు, అన్నలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

ముందుగా మందకృష్ణ మాదిగ గారి మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ గారికి కృతజ్ఞతలు.దళితుల వల్లనే రాష్ట్రం ఆగమైందన్నా దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి కేసీఆర్. కన్నతల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తాడట. మిగులు బడ్జెట్ అని చెప్పి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఈ కెసిఆర్ దళిత బంధు, రైతుబంధు పదివేల నుంచి పదహారువేలు చేస్తాడట, ప్రభుత్వ ఉద్యోగులకు టైంకు జీతాలు ఇవ్వనోడు అవ్వలకు అయ్యలకు కొత్త పింఛన్లు ఇవ్వనోడు నిరుద్యోగులకు 3016 ఇవ్వనోడు పదహారువేలు ఇస్తానంటే నమ్మడానికి తెలంగాణ ప్రజలు పిచ్చివాళ్ళు కాదు. రజాకార్లను తరిమికొట్టిన గడ్డ ఇది.

ఇక చల్లా ధర్మారెడ్డి గారికి గుట్టలు కనిపిస్తే చాలు మింగుతాండు. దేశంలోనే ఎక్కడలేని విధంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పెట్టి స్థానిక యువకులకు నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చినా అంటాండు. రెండుసార్లు గెలిచిన మూడోసారి కూడా గెలుస్తా అని భ్రమలో బతుకుతున్నాడు.పరకాల ప్రజలు చైతన్యవంతులు ఆకలినైనా సంపుకుంటారు గాని ఓటును మాత్రం అమ్ముకోరు గుర్తుపెట్టుకో. మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అని దళితులను మోసం చేయడమే కాకుండా దళిత బంద్ పేరు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడు. ఇప్పటివరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలే. పైగా పేపర్ లీకులు చేసి యువకుల ఆత్మహత్యలకు కారణమవుతతుంది ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం. ఏమన్నా అంటే నేను పుట్టిందే రైతుల కోసం అంటాడు కేసీఆర్. ఉచిత ఎరువులు, రైతు రుణమాఫీ అని రైతులను మోసం చేసి గల్లి కో బెల్ట్ షాప్ పెట్టి రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా మార్చిండు. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ తాగుబోతుల రాష్ట్రంగా మార్చిండు.తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఎంతోమంది యువకుల బలిదానాలకు కారణమైన ఈ కాంగ్రెస్ పార్టీ మళ్లీ 6 గ్యారంటీలు అని ప్రజలను మోసం చేయాలని చూస్తుంది. ప్రజలారా కాంగ్రెస్ చెప్పే మాయమాటలు నమ్మి మోసపోకండి. ఉచితాల పేరిట మభ్యపెట్టాలని చూస్తున్నారు. 60 ఏళ్లుగా ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ప్రజలారా పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రెడ్డిల రాజ్యం వస్తుంది. మన కన్నును మనం



పొడుసుకున్నోళ్ళమైతాం తస్మాత్ జాగ్రత్త. ఈరోజు మన భారతదేశం ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగి శత్రు దేశాలకు సైతం ఉచితంగా కరోనా టీకాను అందజేసి ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది అంటే కారణం మన ప్రధాని నరేంద్రమోడీ గారు అన్న విషయం గుర్తుపెట్టుకోవాలి. ఎస్సీ, ఎస్టి, బీసీ, గిరిజన అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులను తీసేస్తుంది. రైతులకు వరి గిట్టుబాటు ధర 3100 ఇస్తాం. ఒక్కో కుటుంబానికి 10 లక్షల వరకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం, ఒక్కింటికి రెండు పింఛన్లు అవ్వకు అయ్యకు ఇది మోడీ గ్యారెంటి, ఉచిత విద్య వైద్యం కావాలన్నా, బీసీ బిడ్డ ముఖ్యమంత్రి కావాలన్నా బిజెపి అధికారంలోకి రావాలి. బీసీ బిడ్డను వైద్యవృత్తిని పక్కనపెట్టి ప్రజాసేవకే మీ ముందుకు వస్తున్నా నవంబర్ 30న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదించండి. నా పరకాల నియోజకవర్గ ప్రజల కోసం నా వంతు కర్తవ్యంగా మా హాస్పిటల్లో నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఉచితంగా వైద్యాన్ని అందిస్తానని సభాముఖంగా తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వెస్ట్ లో ప్రజాబలం వున్నా కాంగ్రెస్ నాయకుడు నాయిని : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హనుమకొండ నవంబర్26 (మరో ఉదయం):**

వరంగల్ వెస్ట్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి చెతిస్గడ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రచారం అనంతరం డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ నాయిని గారికి నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో నాయిని భారీ మెజారిటీ తో గెలుస్తున్నారు అని అన్నారు. కెసిఆర్ ప్రజల విశ్వాసం కోల్పోయారన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని తప్ప రాష్ట్రాన్ని పట్టించుకోలే అన్నారు . నిజాయితీ గల నాయిని ని గెలిపించి అసెంబ్లీ కి పంపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను ఆదుకునే పార్టీ అన్నారు.




# తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

**మంచిర్యాల నవంబర్26 (మరో ఉదయం):**

రామగుండం పోలీస్ కమిషనర్, రెమా రాజేశ్వరి ఐపీఎస్ డీఐజీ ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డిసిపి శ్రీరామ్ నాథ్ కెకన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారము అసెంబ్లీ ఎలక్షన్స్ సందర్భంగా, ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా ఆర్కే 4 గడ్డ, అబ్రహంనగర్, అంబేద్కర్ నగర్, రాజీవ్ చౌక్, భగత్ సింగ్ నగర్, గంగా కాలనీ, షిర్కే క్వార్టర్స్, సూపర్ బజార్ జార?ండ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు, తమ ఓటు హక్కు ను వినియోగించుకుని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ , తాన్వాజీ మందమర్రి ఎస్సై చంద్రకుమార్, హరిశేఖర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ప్యాకేజి ఇస్తేనే పాజిటివ్ వార్తలు లేదంటే అభ్యర్థులకు

# పరేషాన్ చేసుడే....

ప్యాకేజి ఇస్తేనే ప్రాబ్లమ్ ఉండదు... లేదంటే లెక్కలు బయట పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నా ... ప్రముఖ దిన పత్రిక రిపోర్టర్ రివర్స్ గేర్ నిర్వహాకం...రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా నిలబడ్డ వారిపై వార్ ప్రకటిస్తూ వార్త కథనాలతో పరేషాన్ చేస్తూ.... ప్రముఖ దిన పత్రిక రిపోర్టర్ తన ఆగడాలతో మితిమీరిన ఆలోచన విధానంతో అడ్డు అదుపు లేకుండా పత్రిక నియమ నిబంధనలు పాటించకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నట్లు అభ్యర్థులను అయోమయానికి గురి చేస్తున్నట్లు సమాచారం...పోటీలో నిలబడ్డ అభ్యర్థులు ఎవరైనా అ దిన పత్రిక రిపోర్టర్ అడిగినంత ఇవ్వాల్సిందే లేదంటే అభ్యర్థిని ఇరకాటంలో పడేస్తూ... గెలుపు దిశగా ముందడుగు వేసే అభ్యర్థులను కూడా అట్టడుగులో ఉన్నట్లు చిత్రీకరిస్తూ వారి జీవితాలత చెలగాటం అడుతున్నాడు....పాలకుల విధానాన్ని పాలకుల వివరాలను విక్షణంగా ఆలోచించి ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం సమాజంలోని సమస్యల పై వివరంగా విడమర్చి చెప్పాల్సిన పాత్రికేయులే ప్రజలను తప్పుదోవ పట్టించడం సరి కాదని ఇకనైనా ఈ విషయమై ఆలోచించి అందరి బాగు కోసం ముందడుగు వెయ్యాలి అని ఓ సహ పత్రిక పాత్రికేయుడు...



# బి అర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద ర్యాలీ

**మంచిర్యాల నవంబర్26 (మరో ఉదయం):**

మందమర్రి మడలం రామకృష్ణ పూర్ పట్టణం లోని ఆర్కే 1 సుభాష్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బి అర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద ర్యాలీ ని నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బి అర్ యస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వేకటస్వామి స్థానిక సింగరేణి సంస్థను గాని సింగరేణి కార్మికులను గాని పట్టించుకోలేదన్నారు అన్ని పార్టీలు మారుతూ పార్టీలను పార్టీ కార్యకర్తలను మోసం చేస్తూ కేవలం తన స్వంత లాభాల కోసం ఆస్తులను కాపాడుకోవడం కోసం పార్టీలు మారుతూ ప్రజలను మోసం చేస్తున్నాడు అని అన్నారు అలాంటి వ్యక్తిని ఇక్కడ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి తరిమి కొట్టాలని అన్నారు. బాల్క సుమన్ ఉద్యమ కారుడు, విద్యార్థి నాయకుడు, పేద దళిత బిడ్డ ప్రజల సమస్యలు అన్నీ తెలిసిన వ్యక్తి అభివృద్ధి చేస్తూ మన చెన్నూరు నియోజకవర్గాన్ని ముందంజలో నడిపిస్తున్న బాల్క సుమన్ కి ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్, వార్డ్ ఇంచార్జ్ పల్లె నర్సింగ్, వార్డ్ అధ్యక్షుడు సుధాకర్, సీనియర్ నాయకుడు పెరుక నరహరి పట్టణ బి అర్ యస్ యూత్ నాయకులు పెరుక క్రాంతి, కడగొండ సాయికుమార్, కుమార్, మెరాజ్, సుజిత్, మచ్చ అశోక్, శివకుమార్, వార్డ్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# బి ఆర్ ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి తో కలిసి రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ ప్రచారంలో పాల్గొన్నారు.





**వరంగల్ జిల్లా నవంబర్26 (మరో ఉదయం):**

మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూతెలంగాణ రాక ముందు పరిస్థితి ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి గమనించాలి.గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఎంతో అభివృద్ధి చెందింది. గతంలో పనుల కోసం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేవారు, కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడు పనుల కోసం ఇతర రాష్ట్రాల వారు ఇక్కడకు వస్తున్నారు. ఎన్నికల సమయంలో మాయమాటలతో మభ్యపెట్టడానికి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దు.ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు.బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది.తండాలను గ్రామ పంచాయతీలు గా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది. గతంలో మారుమూల ప్రాంతాల్లో ఉండే తండాలకు వెళ్ళడానికి ఎంతో ఇబ్బందులు పడేవారు.కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తండాలకు రోడ్లు వేయించాం.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తాగునీటి కోసం పడిన కష్టాలను గుర్తు తెచ్చుకొని ఎవరికి ఓటు వేయాలనే నిర్ణయం మీ చేతుల్లోనే ఉంటుంది.అభివృద్ధి అంటే ఏమిటో తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించింది.తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి కర్ణాటక ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసగించింది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదు.అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి.తెలంగాణ ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్య తీరింది. గౌరవ సీఎం కేసీఆర్ గారి సహకారంతో పెద్ది సుదర్శన్ రెడ్డి గారు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు.మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి.జెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులను తీసేస్తుంది. రైతులకు వరి గిట్టుబాటు ధర 3100 ఇస్తాం. ఒక్కో కుటుంబానికి 10 లక్షల వరకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం, ఒక్కింటికి రెండు పింఛన్లు అవ్వకు అయ్యకు ఇది మోడీ గ్యారెంటి, ఉచిత విద్య వైద్యం కావాలన్నా,



బీసీ బిడ్డ ముఖ్యమంత్రి కావాలన్నా బిజెపి అధికారంలోకి రావాలి. బీసీ బిడ్డను వైద్యవృత్తిని పక్కనపెట్టి ప్రజాసేవకే మీ ముందుకు వస్తున్నా నవంబర్ 30న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నన్ను ఆశీర్వదించండి. నా పరకాల నియోజకవర్గ ప్రజల కోసం నా వంతు కర్తవ్యంగా మా హాస్పిటల్లో నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఉచితంగా వైద్యాన్ని అందిస్తానని సభాముఖంగా తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు ప్రజాలచే నీరాజనాలు అందుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్ధి కస్తూరి నాగేంద్ర

రాజేంద్రనగర్ శాసన సభ స్థానాన్ని ఎలాగైనా సాధించాలని ప్రతి వీధిలో సమస్యలను గత ప్రభుత్వ పాలనను, పాలకుల నిర్లక్ష్యంను ఎండగడుతూ ఎడతెరిపి లేకుండా అహర్నిశలు ప్రజల గురించి ఆలోచిస్తూ ప్రజలతో మహారాజు లాగా మన్ననలు పొందుతున్నారు....నలుగురితో కలసి నడుస్తూ నాయకుడంటే ఇలా ఉండాలని నిరాజనాలు అందుకుంటూ అడుగడుగునా ప్రజల ఆధారణతో అలసట లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ఆచరణలో పెడుతున్నాడు...నేడు జరిగిన ఎన్నికల ప్రచారం లో భాగంగా మనికొండ మున్సిపాలిటీ పరిధి మనికొండ మర్రిచెట్టులో 6 గ్యారేంటిలా మేనిఫెస్టో గురించి వివరిస్తూ... పార్టీ అధిష్టానం ప్రకటించిన ఈ మ్యానిఫెస్టో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఆచరణలో పెడతామని చెబుతూ అభ్యర్ధి కస్తూరి నరేంద్ర ప్రజలతో మమేకమై విధి విధిన తిరుగుతూ వారి సమస్యలను వివరంగా తెలుసుకొని అ సమస్యల గురించి పరిష్కార మార్గం చెబుతూ ప్రచారంలో పరుగులు తీస్తున్నాడు...ఈ ప్రచారం సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ మన మణికొండ ఎన్నో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని ఈ సమస్యలకు పరిష్కారం మీ విలువైన ఓటు మాత్రమేనని... అ ఓటు అనే మీ ఆయుధంతో తనకు ఒక్క అవకాశం ఇస్తే ఒక్క సమస్య కూడా లేకుండా సజావుగా నా పాలనను సాగిస్తానని... ఒక్క అవకాశం ఇస్తే ఒక్కపుడు నాగేంద్ర అనే నాయకుడు వుండే అని మీ పిల్లలకు చెప్పేలా అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు... తన జనా హృదయ రాకతో సునామీని తలపించిన జన సంద్రోహం.మనికొండ మర్రిచెట్టు హెూరెత్తిన ప్రచారంఅడుగడుగున జన నీరాజనం.భారీ సంఖ్య లో ప్రచారనికి హాజరైన జనవాహిని. రోడ్ షో చేస్తూ గార్యంటి కార్డ్ లో ఉన్న ప్రతీ హామీని వివరిస్తూ ప్రచారం కొనసాగించిన మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ కస్తూరి నరేంద్ర అన్నా గారూ.



# ఎన్నికల ఏర్పాట్ల పై నోడల్ , సెక్టార్ అధికారులతో సమావేశంజిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాజర్షి షా







**మెదక్ ప్రతినిది నవంబర్26 (మరో ఉదయం):**

సాధారణ ఎన్నికలు 2023,ఎన్నికల నియమావళి లో బాగంగా , ఆదివారం కలెక్టర్ కార్యాలయం లో ని సమావేశ మందిరంలో, ఎన్నికల సరళి పై , ఈ నెల 30 న జరిగే ఎన్నికల ఏర్పాట్లపై నోడల్, సెక్టార్ అధికారులతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ , జిల్లా వ్యాప్తంగా 579 పోలింగ్ కేంద్రాలలో మరొక సారి మౌలిక సదుపాయాలను పరిశీలించాలని , ఇంజనీర్లు , సెక్టార్ అధికారులకు , ఎంపిడిఓ లకు , మునిసిపల్ కమిషనార్లను ఆదేశించారు . ఎన్నికల నియమావళి ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ నెల నవంబర్ 28 తేదీ సాయంత్రం 5 వరకు ప్రచారం ముగించాలని అన్నారు .

ఎం సి సి ఎఫ్ ఎస్ టి టీమ్ లు, రాజకీయ పార్టీలు చేసే ప్రలోభాలు లను పసిగట్టలన్నారు. కమ్యూనిటీ సంఘాల తో భోజనాలు,ధర్మశాల లో ,గెస్ట్ హౌస్ లలో జరిగే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, జిల్లా లో ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్ర వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు . పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఎటువంటి ఎన్నికల ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నియమించిన పరిశీలకులు, అధీకృత ఎన్నికల/పోలీస్ అధికారులకు మినహా, ఇతరులకు పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు, వైర్లెస్ సెట్లు అనుమతించరని, పోలింగ్ స్టేషన్ కు వంద మీటర్ల పరిసరాలలో ఉపయోగించరాదని తెలిపారు. జిల్లాలో ఓటు హక్కు లేని , రాజకీయాలకు సంబంధించిన వ్యక్తులు ఈనెల 28 నుండి ఇతర జిల్లా , ఇతర నియోజక వర్గాల వారు , ఎవరు ఉన్న , జిల్లా ను, నియోజక వర్గాన్ని వదిలి వెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్ , డిఆర్ ఓ పద్మశ్రీ , జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు , సెక్టార్ అధికారులు , మునిసిపల్ కమీషనర్లు ,ఎంపిడిఓలు , ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

# కార్మికుల పక్షాన పోరాడే రంగన్న ను గెలిపించాలి.

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య.**

**మాడుగుల పల్లి, నవంబర్26 (మరో ఉదయం):**

మిర్యాలగూడ నియోజకవర్గ సీపీఎం పార్టీ శాసనసభ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ ఐకేపీ కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల,కర్షకుల సమస్యలపై అసెంబ్లీలో గొంతుక వినిపించే జూలకంటి రంగన్న కు కార్మికులు ఓటు వేయాలని కోరారు.కూలీ రేట్ల కోసం, కార్మికుల సమస్యల కోసం,ధరల నియంత్రణ కోసం ప్రశ్నించే గొంతుక గా రంగన్న పనిచేస్తాడన్నారు.కమ్యునిస్టులు చట్టసభల్లో ఉండి పోరాడడం వల్లే గ్రామీణ ఉపాధి హామీ పథకం వచ్చిందన్నారు.అలాంటి వారిని అసెంబ్లీ కి పంపించడం అవసరమన్నారు.జూలకంటి రంగారెడ్డి గత మూడు పర్యాయాలు మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికై విశేష కృషి చేశారన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆరెస్,బీజేపీ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.కార్మికుల సమస్యలపై సీఐటీయూ కార్మిక సంఘాలు అనునిత్యం పోరాడుతున్నాయన్నారు.కార్మాక,కర్షకులంతా సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను,గ్రామ శాఖ కార్యదర్శి బంటు రాజు తదితరులు పాల్గొన్నారు



# నెక్కొండ మండలంలోని సూరి పల్లి,చిన్న కోర్పోల్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట / నెక్కొండ నవంబర్26 (మరో ఉదయం):**

మండలం భారీగా తరలివచ్చి స్వాగతం తెలిపిన యువకులు, మహిళలు ఏకకాలంలో 2లక్షల ఋణమాఫీ ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం అరాచక పాలనకు చరమగీతం పాడాలి మరోసారి మోసపోతే మనల్ని ఎవరు భాగు చేయలేరు దంధాల సుదర్శన్ రెడ్డిపై ప్రజలకు నమ్మకం పోయింది దందలకు,దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్ గా కేసిఆర్ పాలన సరైన నిర్ణయం తీసుకుంద%శీ% - అభివృద్ధికి బాటలు వేద్దాం నెక్కొండ మండలంలోని కోర్పోల్ చిన్న కోర్పోల్, గ్రామాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగులో ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది అని ధీమా వ్యక్తం చేశారు అదే విధంగా రైతుల కష్టాలు తెలిసిన పార్టీగా రైతుల బాధలు చూసి ఏకకాలంలో 2లక్షల ఋణమాఫీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు.. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# కేంద్ర బలగాలతో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**ఆత్మకూరు నవంబర్26 (మరో ఉదయం):**

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్కంపేట, పెద్దాపూర్, కొత్తగట్టు, తదితర గ్రామాల్లో ఆత్మకూరు సిఐ డి రవి రాజు ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ జవాన్లు పోలీసులు ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవిరాజు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్, రాజేష్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com